క్లుప్తంగా

ఇస్మాయిల్ స్వామికి భారీగా కానుకలు

సింహాద్రిపురం : మండలంలోని బిదినంచెర్ల ఇ స్మాయిల్‌స్వామి ఉత్సవ పీరు వేడుకల్లో భక్తు లు స్వామి వారికి భారీగా కానుకలు సమర్పిం చారు. కానుకల వివరాలను కమిటీ సభ్యులు వివరించారు. రూ.2,17,475ల నగదు, వెండి గొడుగులు 119, ఒక వెండి ఉయ్యాల, వెండి గొలుసు, చిన్న వెండి గుర్రం భక్తులు సమర్పిం చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పేద కుటుంబానికి అండగా మానవత



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

వేంపల్లె : మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామం ఎస్సీ కాలనీ చెందిన దుర్భర జీవితం గడుపుతున్న కుటుంబానికి మానవత ద్వారా నిత్యావసర సరుకులతో పాటు బియ్యం ప్యాకె ట్‌ను బుధవారం అందజేశారు. మానవత చైర్మన్ చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ డాక్టర్ యోగేశ్వ రబాబు, ఇతర కార్యవర్గ సభ్యులు ఆ కుటుం బానికి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా నిస్సహాయత స్థితిలో ఉంటే మానవత దృష్టికి తీసుకురావాల ని, తమ వంతు సహాయ సహకారాలు అం దిస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ చైర్మన్ కావలి కృష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ

తొండూరు : మండలంలోని కృష్ణంగారిపల్లె ప్రాథమిక పాఠశాలలోని 15 మంది విద్యార్థు లకు బుధవారం మాజీ సర్పంచ్ విజయభాస్క ర్‌రెడ్డి విద్యాసామగ్రిని వితరణగా అందజే శారు. 8 సంవత్సరాలు విద్యార్థులకు విద్యా సామగ్రిని వితరణగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి



డమేరియాపై అవగాహన కల్పిస్తున్నా వైద్యసిబ్బంది

కొండాపురం : డయేరియాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొండాపురం పీహెచ్ ఓ దనలక్ష్మి తెలిపారు. బుధవారం మండలం లోని చౌటిపల్లె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశా లలో వైద్యసిబ్బంది, ఆశ వర్కర్ సిబ్బంది ఆ ధ్వర్యంలో ఆమె డయేరియా నివారణపై విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. చేతులను సబ్బుతో తరుచూ క డుక్కోవడం వలన డయేరియా ప్రబలే ఆవకా శాలు ఉండవన్నారు. పరిశుభ్రతమైన ఆహారం , నీరు తాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాత్రిపూట దోమతెరలు వాడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు ఇన్‌చార్జి పి.వి.కృష్ణారెడ్డి, హెచ్‌ఎస్ విజయ మేరీ, సీహెచ్‌ఓ కళ్యాణి, ఎఎన్‌ఎం అరుణకుమారి, ఆశ వక్కర్ ప్రమీల తదిత రులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు స్థల పరిశీలన



డంపింగ్ యార్డు స్థలంను పరిశీలిస్తున్న కమిషనర్, మున్సిపల్ చైర్మన్

ఎర్రగుంట్ల : మున్సిపాలిటీకి సంబంధించి డం పింగ్ యార్డు ఏర్పాటుకు బుధవారం హనుమ నుగుత్తి గ్రామ పరిధిలోని భూములను పరిశీ లించినట్లు మున్సిపల్ కమిషనర్ రామకృ ష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాంజనేయపురంలోని తాగు నీటి పైపులైన్‌ను పరిశీలించామన్నారు. అలాగే పెన్నానదిలో నుంచి ఎర్రగుంట్లకు వస్తున్న పైపులైన్ పగిలిపోవడంతో పరిశీలించామ న్నారు. ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డు స్థల సేకరణ చేస్తున్నామన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రె డ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

చింతకొమ్మదిన్నె : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశా ల మేరకు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరిం గ్ అసిస్టెంట్‌లు ఓడీఎఫ్ ప్లస్ సర్వేను ఈనెల చివ రిలోపు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికా రి ప్రభాకర్‌రెడ్డి సూచించారు. సీకేదిన్నె మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన పంచా యతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లా డారు. ఇంటింటి సర్వే చేపట్టి ఓడీఎఫ్ ప్లస్ సర్వే పూర్తి చేయాలన్నారు. అలాగే డయేరియా వ్యాధి ప్రబల కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. డీపీఆర్‌సీ కో ఆర్డినేటర్ రమణారెడ్డి, ఈఓపీఆ ర్‌డీ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు, ఇం జనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి ఊతమిస్తున్న 'ఉపాధి'



కొండాయపల్లె వద్ద సాగులో ఉన్న మామిడి తోటను పరిశీలిస్తున్న ఏపీడీ సోమశేఖర్ రెడ్డి (ఫైల్)



దేవరాజుపల్లె వద్ద సాగులో ఉన్న మునగ పంటను పరిశీలిస్తున్న పీడీ యదుభూషణ్‌రెడ్డి (ఫైల్)

- 5 ఏకరాల్లోపు ఉన్న రైతులు అర్హులు
- ప్రతి పంటకు మూడేళ్ల పాటు 'ఉపాధి' సాయం
- దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కమలాపురం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అంటే కేవలం కూలీ పనులు కల్పించడం మాత్రమే అనుకుంటాం. కానీ ఉపాధి నిధులతో పండ్ల, పూల తోటలు కూడా సాగు చేసు కోవచ్చని చాలా మంది రైతులకు తెలియదు. ఇటీవ ల ఉపాధి సిబ్బంది ప్రతి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద పండ్ల, పూల తోటలు కూడా సాగు చేసుకుంటే నిధులు ఇస్తామని రైతులకు అవ గాహన కల్పిస్తున్నారు. ఇందులో మామిడి, చీనీ, సన్న నిమ్మ, జామ, నేరేడు, సపోట, కొబ్బరి, చిం త, సీతా ఫలం, దానిమ్మ, డ్రాగన్, మునగ తోటలు సాగు చేసుకునే వీలుంది. అలాగే పూల తోటల విషయానికి వస్తే రోజ్, మల్లె పూల తోటలు సాగు చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

అధిక ఆదాయం గడించవచ్చు :
రైతులు ఉపాధి నిధుల ద్వారా పండ్ల, పూల తోట లు సాగు చేసుకుంటే అధిక ఆదాయం గడించవచ్చు ని అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నా రు. ప్రతి పంటకు మూడేళ్ల పాటు ఉపాధి నిధులు అంది స్తామని, మీకు ఏ పంట సాగుపై అవగాహన ఉంటే ఆ పంటలు సాగు చేసుకుని పంటలను సంరక్షించ కుంటే అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు అధి కారులు సూచిస్తున్నారు. పంటను బట్టి విస్తీర్ణం, మొ క్కలు నాటాల్సి ఉంటుందని, తద్వారా డబ్బు ఇస్తా మని సిబ్బంది క్షేత్ర స్థాయిలో అవగాహ న కల్పిస్తు న్నారు. గుంతలు తీయడం, మొక్కల ఖ రీదు, దున్న కం, నాటడం, అంతర పంటలు, ఎరువులు, మొక్కల సంరక్షణకు, నీటి తడులు అందించినందుకు ఈ నిధులు ఇస్తామని అధికారులు వివరించారు.

అర్హులెవరు:
ఉపాధి పథకం ద్వారా పంటలు సాగు చేసుకోవడానికి ఐదెకరాల లోపు పొలం ఉన్న రైతులు అర్హులు. ఉద్యో గులు, పెన్షన్ తీసుకుంటున్న వారు అనర్హులు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు మాత్రమే అర్హులు. డ్రాగన్, మునగ పండ్ల తోటలకు, రోజ్, మల్లె పూల తోటలకు రెండేళ్లు మాత్రమే డబ్బులు ఇస్తామని, మిగి లిన పంటలు మూడేళ్ల పాటు ఉపాధి ద్వారా నిధులు ఇస్తామని, ఇలాంటి రైతులు పండ్ల, పూల తోటల పెం పకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఏపీఓ తెలిపారు.

ఏ పంటకు ఎంత మేరకు వచ్చే డబ్బు గురించి వివరాలు

పంట రకం	విస్తీర్ణం	మొక్కలు	సం.నికి వచ్చే డబ్బు
మామిడి	ఏకరా	70	1,09,950
చీనీ	ఏకరా	100	1,38,000
సన్న నిమ్మ	ఏకరా	110	1,46,311
జామ	ఏకరా	110	1,46,971
నేరేడు	ఏకరా	40	68,163
సపోట	ఏకరా	60	95,584
కొబ్బరి	ఏకరా	60	99,183
చింత	ఏకరా	40	38568
సీతాఫలం	ఏకరా	240	2,14,178
దానిమ్మ	ఏకరా	267	2,16,417
డ్రాగన్	అర ఏకరా	900	2,00,714(2సం.)
మునగ	25సెంట్లు	112	27,515(2సం.)
పూల తోటలు:			
రోజ్	25సెంట్లు	500	62,355(2సం.)
మల్లె	25సెంట్లు	400	55,124(2సం.)

మూడేళ్ల పాటు నిధులిస్తాం



ఉపాధి పథకం ద్వారా పండ్లు, పూల తోటలు సాగు చేసుకునే రైతులకు మూడేళ్ల పాటు నిధులిస్తాం. డ్రాగన్, మునగ, మల్లె, రోజ్ పం టలకు రెండేళ్లు మాత్రమే నిధులిస్తాం. మిగిలిన వాటికి మూడేళ్లు నిధులిస్తాం. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

–పార్థ సారధి, ఏపీఓ, కమలాపురం.

దరఖాస్తులు కార్యాలయంలో అందజేయండి



ఉపాధి పథకం ద్వారా పండ్ల, పూల తోటలు చేసుకునే రైతులు ఉపాధి కార్యాలయంలో ఏపీఓకు గాని ప్లాంటేషన్ సూపర్‌వై జర్‌కు గాని దరఖాస్తులు అందజేయాలి. లేని పక్షంలో క్షేత్ర స్థాయిలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్‌కు అయినా దరఖాస్తులు అందజేస్తే సరిపోతుంది. ఐదెకరాలోపు పొలం ఉన్న రైతులు పండ్ల తోటల సాగుకు దరఖాస్తు చేసుకోండి.

–సుబ్బారెడ్డి, ప్లాంటేషన్ సూపర్‌వైజర్, కమలాపురం క్లస్టర్.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి



పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న నరసింహారెడ్డి

ఎర్రగుంట్ల : పంట సాగులో రైతులు యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవ చ్చునని కమలాపురం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి తెలిపారు. బుధ వారం మండల పరిధిలోని చిన్నదండ్లూరు గ్రామ పరిధిలో సాగు చేసిన వరి పంటను ఆయన పరిశీ లించి మాట్లాడారు. పంటకు గాలి, వెలుతురు సక్రమంగా అందితే అధిక దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి



రక్తదానం చేస్తున్న యువకులతో అధికారులు

జమ్మలమడుగు : యువత రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని సీఐ కరుణాకర్ తెలిపారు. బుధ వారం స్థానిక పాత బస్టాండ్‌లో యువ బ్లడ్ డోనర్స్, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండి ఆరోగ్యవం తమైన యువత ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమాఖ్యలన్నీ ఆదాయం గడించాలి



మాట్లాడుతున్న ఏపీఎం అపర్ణదేవి

కమలాపరం : మండల సమాఖ్య పరిధిలోని అన్ని గ్రామ సమాఖ్యలో తమ విధులను బాధ్యతాయు తంగా నిర్వహించి ఆదాయం గడించాలని వెలుగు ఏపీఎం అపర్ణదేవి తెలిపారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదికను చదివి వినిపించారు. మండల సమాఖ్య ఈ ఏడాది రూ. 5 లక్షల మేరకు ఆదాయం గడించిందన్నారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి ప్రణాళి కను సిద్ధం చేశారు. పదాధికారుల ఎంపిక, సబ్ కమిటీల ఏర్పాటు, ప్రకృతి వ్యవసాయం గురించి చర్చ నిర్వహించారు. అనంతరం ఏపీఎం మాట్లాడుతూ మండల సమాఖ్య పరిధిలోని అన్ని గ్రామ సమాఖ్యలు పొదుపు, అప్పు, రికవరీ, సభ్యత్వం, వాటా ధనం వంటి అన్ని కార్యక్రమాలు బాధ్యతాయుతంగా నిర్వహించుకోవాలన్నారు. తద్వారా అన్ని గ్రామ సమాఖ్యలు అభివృద్ధి సాధిం చాలన్నారు. ప్రతి సమాఖ్య పోటి పడి అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో సీసీలు, సిబ్బం ది, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక :
కమలాపురం మండల సమాఖ్య నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా డీవీ సుమలత, ఉపాధ్యక్షురాలిగా ఎస్.మున్నీ, కార్యదర్శిగా సుబ్బమ్మ, సహాయ కార్య దర్శిగా శిరీష, కోశాధికారిగా పాల కొండమ్మను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి



మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి

వల్లూరు : గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాల ని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి తెలిపా రు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవ నంలో బుధవారం మండలంలోని గ్రామ పంచా యతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజ నీరింగ్ అసిస్టెంట్‌లతో జరిగిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు, పరిశుభ్రమైన తాగు నీరు అం దించడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ట్యాంకు లను, మినరల్ వాటర్ ప్లాంట్‌లను కనీసం 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయించాలన్నారు. రోజువారీ పారిశుద్ధ్య పనుల రిజిష్టర్‌ను తప్పని సరిగా నిర్వహించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పచాయతీ రాజ్ వన్ యాప్‌లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలన్నారు. హౌస్ ట్యాక్స్ ప్యూరిఫికే షన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఓడీఎఫ్ ప్లస్ గ్రామ పంచాయతీల్లో ఇంటింటి సర్వేను వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రమణారెడ్డి, ఎంపీ డీవో విజయ శాస్కర్, ఈవో పీఆర్‌డీ ప్రసాద్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ముజీబ్ పాల్గొన్నారు.

దేవదాయ భూముల వేలంతో వివాదం

మైలవరం : వైఎస్సార్ జిల్లా పెద్దకొమెర్ల గ్రామంలో ఇటీవల దేవదాయ శాఖకు సంబంధించి జరిగిన భూముల వేలం పాటలో అధికారులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలికారు. వేలంలో మొత్తం నగదును అధికారులు వసూలు చేయకుం డానే చేతివాటం ప్రదర్శించారు. పెద్దకొమెర్ల గ్రామంలో చెన్న కేశవస్వామి, ఈశ్వరస్వామి ఆల యాలకు సంబంధించిన 70 ఎకరాల భూమికి వేలం నిర్వహించారు. అయితే వేలం పాటలో పోటీ దారులకు అంతు పట్టకుండా ఉండేలా అధికార పార్టీ నాయకులు అధిక డబ్బులు వెచ్చిస్తున్నట్లు వేలం కొనసాగించారు. వేలం పాట పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించాల్సి ఉన్నా.. వేలం పాట దక్కించుకున్న మొత్తం కాకుం డా తక్కువ డబ్బులను కట్టించుకున్నారని గ్రామ సర్పంచ్ సారెడ్డి రామసుబ్బమ్మ ఆరోపించారు. గ్రామంలో మొత్తం పదిలక్షల 80వేల రూపాయలు వేలం పాడారని, చెన్నకేశవ స్వామి ఆలయానికి లక్షా 76 వేలు, ఈశ్వర స్వామికి లక్షా 45 వేల రూపా యలు మాత్రమే అధికారులు అధికార పార్టీ నాయకుల నుంచి వసూలు చేసుకున్నారని పేర్కొ న్నారు. మిగతా డబ్బులకు ఎలాంటి సమాధానం చెప్పలేదన్నారు. వేలం వేసే ముందు వారు ప్రచు రించిన కరపత్రాల్లో కూడా వేలం ముగిసిన వెంటనే పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాలని షరతు విధిం చారని, ఇప్పుడు మాత్రం అధికార పార్టీ నాయకులు ఎంత డబ్బులు ఇస్తే అంతే తీసుకుని వెళ్లిపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై దేవదాయశాఖ ఈఓ విశ్వనాథ్‌రెడ్డిని వివరణ కోరగా.. తక్కువ డబ్బులు చెల్లించిన మాట వాస్తవమేనని, పదిరోజుల్లో మొత్తం నగదు చెల్లి స్తామని పేర్కొన్నారు.

రేషన్ షాప్ తనిఖీ

సింహాద్రిపురం : మండలంలోని రావులకొలను గ్రామంలో రేషన్ డీలర్ వి.హరితకు చెందిన షాపు నెం.6 రేషన్ షాపును బుధవారం విజిలెన్స్ అధికా రులు తనిఖీ చేశారు. తనిఖీలలో రేషన్ సక్రమంగా పంచుతున్నారని ఎటువంటి లోటుపాట్లు లేవని తేలడంతో వెనుతిరిగారు. దీనిపై ఆర్ఐ షేక్షావలిని వివరణ కోరగా రేషన్ షాపును తనిఖీ చేయడం వాస్తవమేనని ఆన్‌లైన్‌లో స్టాక్ పాయింట్‌కు రేషన్ షాపులో ఉన్న స్టాక్ పాయింట్లో ఎటువంటి తేడాలు లేవని ఆయన తెలిపారు.

మరణించినా చూపు సజీవం

పులివెందుల టౌన్ : పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో పబ్బతి రాధాకృష్ణమూర్తి అనారోగ్యంతో మ రణించారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు నే త్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృతహస్తం సేవాసమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజు కు సమాచారం ఇచ్చారు. వారు కార్నియాలను సేక రించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు తెలిపారు. నేత్రదానం చేయదలు చుకున్న వారు 9966509364, 7093204537లకు సమాచారం అందించాలని సేవాసమితి బృందం తెలిపారు.

మట్టి విగ్రహాలను వాడాలి

పులివెందుల టౌన్ : పట్టణ పరిధిలో విగ్రహాల తయారీ దారులు మట్టి విగ్రహాలనే తయారు చేయాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ వినాయక చవితి, దుర్గాష్టమికి సంబంధించి ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పర్యావరణంలో భాగంగా వాటి తయారీకి, అమ్మకానికి నిమ జ్జనానికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేశారు. అందులో భాగంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను అమ్మడం నిషేధించారన్నారు. మున్సిపల్ కమిష నర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ గణ పతులను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్ష ణకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, విగ్ర హాల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీసీని తొలగించాలని నిరసన

కొండాపురం : లైంగిక ఆరోపణలు ఉన్న యోగి వేమున యూనివర్శిటీ వీసీని తొలగించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్య క్షుడు జగన్, పాఠశాల పేరెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడిమెట్ల ఓంకార్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చౌటిపల్లె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులతో వారు నిరసన చేప ట్టారు. యోగివేమున యూనివర్శిటీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ కృష్ణారెడ్డిని నియమించడం రాష్ట్ర ప్రభు త్వానికి సిగ్గుచేటన్నారు. గతంలో ఆయనపై అనేక ఆరోపణలు ఉన్నప్పటికి వాటిని ప్రభుత్వం గుర్తించ కుండా ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా నియమించడం విద్యా వ్యవస్థకు చెడ్డపేరన్నారు.

రికార్డులను భద్ర పరచండి

–ఆర్‌డీఓ వెంకటపతి



రెవెన్యూ రికార్డుల గదిని పరిశీలిస్తున్న ఆర్‌డీఓ వెంకటపతి

కమలాపురం : రెవెన్యూ రికార్డులు ఎలాంటి ప్రమా దాలకు గురి కాకుండా భద్ర పరచాలని ఆర్‌డీఓ వెం కటపతి తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు భద్ర పరచిన గదిని పరిశీలించారు. రెవెన్యూ రికార్డులు ఎలాంటి ప్రమాదాలకు గురికా కుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సుబ్ర హ్మణ్యంకు సూచించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు విజిట్ చేశానని, రెవెన్యూ రికార్డుల భద్రత గురించి స్థానిక అధికారులతో చర్చించామన్నారు. రెవెన్యూ రికార్డులను భద్ర పరిచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించామన్నారు. అలాగే వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి విగ్రహాలనే పూజించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో కూడిన విగ్రహాలను పూర్తిగా నిషేధించాలన్నారు. పీఓపీతో చేసిన విగ్రహాలను నీటిలో వేస్తే నీరు కలుషితమవుతుందని, మట్టితో చేసిన విగ్రహాలనే పూజించి వాటిని నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. మీడియా ద్వారా కూడా ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుప త్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రాను న్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం , చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్ఫెక్షన్, మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సం బంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వ హిస్తారన్నారు. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపు ణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య మధ్యాహ్నం 12 గం టల నుంచి 4 గంటల వరకు సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కొరుకుట, జుట్టు రాలు ట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మం పై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ అవకా శాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెం బర్లను సంప్రదించాలన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలి



మాట్లాడుతున్న డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్

వేంపల్లె : మహిళలు అన్నిరంగాల్లో సాధికారత సాధించాలని డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆనం ద్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ సభాభవనంలో ఏర్పాటుచేసిన స్వయం సహాయక వార్షిక మహాసభకు ముఖ్య అతిథులుగా డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్‌నాయక్, స్థానిక ఎం పీడీఓ దివిజ సంపతిలు హాజరై మాట్లాడారు. ప్రతి స్వయం సహాయక సభ్యురాలు ఆర్థిక విషయాలతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించా లన్నారు. ప్రతి మహిళ ఇంటి పెరట్లో కూరగాయలు పెంచుకోవాలన్నారు. అందుకు బ్యాంకు ద్వారా వ్యక్తిగత రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెం దాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా సునంద, కార్యదర్శి గౌతమి, కోశాధికారి నాగేశ్వరి, ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, ఉపకార్యదర్శి గౌసున్‌లు ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కార్య వర్గ సభ్యులు, లీడర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెం కటరమణ, డీసీసీ బ్యాంక్ మేనేజర్ బాలాజీరాజు, ఏపీజీబీ ఫీల్డ్ అధికారి ఉత్తమ్‌రెడ్డి, ఏపీఎం బాలస్వామి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా వేధింపుల నిర్మూలన చట్టంపై అవగాహన



వేములలో మాట్లాడుతున్న సీడీపీఓ సునీత

వేముల : మహిళా వేధింపుల నిర్మూలన చట్టంపై బుధవారం వేముల వెలుగు కార్యాలయంలో సీడీపీ ఓ సునీత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ, ప్రై వేట్ సంస్థలలో ప్రతి రం గంలో, ప్రతి కార్యాలయంలో పురుషులతో పాటు స్త్రీలు కూడా సమానంగా విధులు నిర్వహిస్తున్నార ని, పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు లైంగిక వేధిం పుల నుంచి సురక్షిత వాతావరణం ఉండాలని ప్ర భుత్వం పోష్ చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఎక్క డైనా మహిళల పట్ల జరుగుతున్న మానసిక, శారీ రక, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇలా లైంగిక వేధిం పులు రోజురోజుకు ఎక్కువవుతున్న సందర్భంలో వాటి నివారణ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలు అంతర్గత కంప్ల యింట్ చేయడంతోనే లైంగిక వేధింపులు నివారణ సాధ్యమన్నారు. పోష్ చట్టంపై ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, ఎం ఈఓ, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : పనిచేస్తున్న ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు, అత్యాచారాలు, ఈవ్‌టీజిం గ్ వంటి ఆకృత్యాల నిర్మూలనపై ఎంపీడీఓ కార్యా లయంలో బుధవారం ఎంపీడీఓ సాల్మన్‌రాజ్ అధ్య క్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రక్ష ణగా ప్రభుత్వం పోష్ కమిటీని ఏర్పాటు చేశా రన్నారు. ఈ కమిటీ మండలస్థాయిలో ఒక చైర్మన్, ముగ్గురు కమిటీ మెంబర్లు, అలాగే ప్రతి సచివా లయ పరిధిలో ఒక కమిటీ అవగాహన ఉన్న మహి ళలను మెంబర్లుగా ఏర్పాటు చేయాలన్నారు. వీరు మహిళల పట్ల వేధింపులు ఉత్పన్నమైతే వెంటనే కమిటీ సభ్యులు తహసీల్దార్‌కు తెలిపితే వారిపై వెం టనే చర్యలు తీసుకుంటారన్నారు.

మొద్దు.. ఈ ప్రయాణం వద్దు...

పట్టణం నుంచి వివిధ గ్రామాలకు వేప మొద్దులను తరలించే ట్రాక్టర్‌పై కూలీలు ప్రమాదకరంగా కూర్చొని ప్రయాణం చేస్తున్నారు. ఏ మాత్రం పట్టుతప్పినా ప్రమాదమే. ఇలాంటి ప్రమాదకరమైన ప్రయాణాలు చేయ కుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– పులివెందుల రూరల్



ట్రాక్టర్‌పైన ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్న కూలీలు